

సమ్మె నోటీస్ అందజేసిన మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు

కాగజ్‌నగర్, జనవరి 29: దేశ వ్యాప్తంగా వచ్చే నెల 16న సమ్మె నిర్వహించనున్న నేపథ్యంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు మున్సిపల్ కమిషనర్ అంజయ్యకు మంగళవారం సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సీఐటీయూఅనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె వచ్చే నెలలో చేపడుతున్నట్టు తెలిపారు. ముందస్తుగా సమ్మె నోటీసును అందజేస్తున్నట్టు తెలిపారు. ఆశా వర్కర్లు కూడా స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్ అశ్వినికి సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో కార్మికులు, వర్కర్లు పాల్గొన్నారు.

క్రీడలతో ఏకాగ్రత పెరుగుతుంది

- కలెక్టర్ హేమంత్ బోర్కడే



వైద్య విద్యార్థులతో అధికారులు

ఆసిఫాబాద్, జనవరి 30: యువతకు క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు ఎంచుకున్న లక్ష్య సాధనలో ఏకాగ్రత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. మంగళవారం జిల్లాలోని అంకుసాపూర్ ప్రభుత్వ వైద్య కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ సురేష్‌కుమార్, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా విద్యలో సైతం రాణించవచ్చని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలలో భాగంగా జిల్లాలోని అంకుశాపూర్‌లో మంజూరైన వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేసుకోవాలని చెప్పారు. వైద్యవిద్య ప్రథమ సంవత్సరం తరగతులను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులు క్రమ శిక్షణతో ప్రభుత్వం కల్పించిన వసతులతో వైద్య విద్యను అభ్యసించాలని కోరారు. భవిష్యత్‌లో జిల్లా ప్రజలకు సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగార్జునచారి, జిల్లా వైద్యాధికారి తుకారాం, జిల్లా పంచాయతీ అధికారి ఉమర్‌హు స్సేన్, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

వాహనదారులు, పాదాచారులు రోడ్డు భద్రత నియమ, నిబంధనలు పాటించాలని కలెక్టర్ హేమంత్‌బోర్కడే అన్నారు. మంగళవారం జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయంలో ఎస్పీ సురేష్‌కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి గందం లక్ష్మితో కలిసి జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల గోడ ప్రతులు, ' డాడీ సే రోడ్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డుభద్రత నియమకాలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని చెప్పారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ నెల 15వతేదీ నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరమణ, డిపో మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్, జనవరి 30: గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మండలంలో నూతనంగా నిర్మించిన గోవింద్‌పూర్, కౌటగూడ, చీలాటిగూడ గ్రామ పంచాయతీ భవనాలను మంగళవారం అదనపు కలెక్టర్ దీపక్‌తివారితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్, సహకార చైర్మన్ అలీబీన్ అహమద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, ఎంపీడీఓ శశికళ, సర్పంచ్‌లు గంగుబాయి, మహేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ సాధన సభకు తరలిరావాలి

ఆసిఫాబాద్, జనవరి 30: హైదరాబాద్ పట్టణంలోని నాచారంలో ఫిబ్రవరి 3న నిర్వహించే ఓబీసీ సాధన సభకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఛత్రపతి శివాజీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓబీసీ సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచడానికి నిర్వహించ తలపెట్టిన ఓబీసీ సాధన సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బిక్కాజీ, శ్రీనివాస్, గోపాల్,తిరుపతి, అన్నారావు, మారుతి, దిలీప్, ప్రశాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రోత్సాహక'మేదీ?



స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం 500 జనాభా కలిగిన తండాలు, వాటి అనుబంధ గ్రామాలకు పంచాయతీ హోదా కల్పించి 2019లో ఎన్నికలు నిర్వహించింది. ఆ సమయంలో ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు రూ. 10లక్షల నజరానా ఇస్తామని ప్రకటించింది. దీంతో పంచాయతీలకు రూ. 10లక్షలు వస్తే గ్రామం బాగుపడుతుందని భావించి ప్రజలు ఏకగ్రీవం చేసుకున్నారు. కాగా ఎన్నికలు జరిగి ఐదేళ్లు పూర్తి కావస్తున్నా ప్రభుత్వం నజరానా హామీని అమలు చేయక పోవడంతో సర్పంచ్‌లు, ప్రజలు నిరాశ చెందుతున్నారు.

- ఏకగ్రీవ పంచాయతీలకు అందని నజరానా
- ఐదేళ్ల పాలన ముగుస్తున్నా జమకాని నిధులు
- జిల్లాలో 49 ఏకగ్రీవం
- అభివృద్ధికి నోచుకోని పల్లెలు
- నేటితో ముగియనున్న సర్పంచ్‌ల పదవీకాలం

ఆసిఫాబాద్, జనవరి 30: ఏకగ్రీవ పంచాయతీలకు ప్రభుత్వం నజరానా ఇవ్వకుండా మొండిచేయి చూపింది. గ్రామ పంచాయతీ పాలకవర్గ పదవీ కాలం జనవరి 31తో ముగియనుంది. కాగా ఏకగ్రీవ పంచా యతీలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.10లక్షల నజరానా నేటికి అంద లేదు. దీంతో పదవి నుంచి దిగనున్న సర్పంచుల ఆశలు ఆవిర య్యాయి. గ్రామ పంచాయతీల పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కుంటే రూ. 10లక్షల నజరానా ఇస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో గ్రామ అభివృద్ధి కోసం నాయకులు రాజకీయా లకు అతీతంగా ముందుకు వచ్చి సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. సర్పంచుల పదవీకాలం ఐదేళ్లు కాగా వారి పాలన కాలం ముగుస్తున్నా నేటికీ ప్రభుత్వ నజరానా అందలేదు.

334 పంచాయతీలకు..

జిల్లాలో 2019 జనవరిలో 334 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిం చారు. అందులో 49 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఏకగ్రీవ పంచాయతీలకు గత ప్రభుత్వం రూ.10 లక్షలు ప్రోత్సాహకం అందిస్తామని ప్రకటించింది. ప్రభుత్వం అందించే నజరానాతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని నాయకులు భావించారు. ఈ మేరకు జిల్లాలో మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో 49 పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వం రూ.10 లక్షలు ప్రకటించడంతో పాటు ఎమ్మెల్యే నిధుల నుంచి అదనంగా మరో రూ.5 లక్షలు కలిపి మొత్తం రూ.15 లక్షల నజరానాను ప్రకటించింది. దీంతో కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం రూ7.35 కోట్ల నజారానాలు రావాల్సి ఉంది. నజరానా విషయంలో గత ప్రభుత్వం ప్రకటన చేసింది. జీవో మాత్రం జారీ చేయలేదు. ఆ నిధులు అందితే గ్రామాల అభివృద్ధి కోసం వెచ్చించాలని సర్పంచులు భావించారు. కాగా అందుకు భిన్నంగా ఐదేళ్లయినా ప్రభుత్వ పోత్సాహకం అందలేదు. గత ప్రభుత్వ హయాం లో సరైన సమయంలో నిధులు విడుదల కాకపోవడంతో గ్రామాల్లో చిన్నపాటి సమస్యను సైతం పరిష్కరించలేకపోయారు. దీంతో సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చిన్న పంచాయతీలకు సాధారణ నిధులు తక్కువ మొత్తంలో విడుదల అవడంతో అభివృద్ధి పనులు చేపట్టలేకపోయారు. ప్రోత్సాహక నిధులు వస్తే అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతాయన్న గ్రామస్థులు నిరాశ చెందారు.

మండలాల వారీగా..

జిల్లాలో ఏకగ్రీవ పంచాయతీలు ఆయా మండలాల వారీగా ఇలా ఉన్నాయి.. కౌటాల మండలంలో తలోడి, కన్కి, శిర్సా, నవేగాం గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. బెజ్జూరు మండలంలో అంబగట్టు, సుస్మీర్, కాటేపల్లి, తలాయి, సులుగుపల్లి, అందుగులగూడ, కుకుడ, పెంచికలపేట మండలంలో కొండపల్లి, మొర్లిగూడ, దహెగాం మండలంలో ఐనం, దిగిడ, రాంపూర్, చింతలమానేపల్లి మండలంలో ఆడెపల్లి, తిర్యాణి మండలంలో భీంజిగూడ, గోవెన, మర్కగూడ, గోపెర (నాగుగూడ), మొర్రిగూడ, గుండాల, ముల్కలమంద ఏకగ్రీవం అయ్యాయి. రెబ్బెన మండలంలో తక్కళ్లపల్లి, కాగజ్‌నగర్ మండలంలో అనుకోడ, భట్టుపల్లి, ఈసుగాం, జగన్నాథ్‌పూర్, లైన్‌గూడ, రేగులగూడ, కెర మెరి మండలంలో కరంజీవాడ, రింగన్‌ఘాట్, వాంకిడి మండలంలో దాబా, నవేగూడ, పాటగూడ, పిప్పర్‌గొంది, సవ్వాతి గ్రామాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిర్పూర్ (యూ) మండలంలో బాండేయర్, సీతాగొంది, లింగాపూఏర్ మండ లంలోని గుమ్నూర్(బి), చిన్నదాంపూర్, జైనూరు మండలంలో రాంనాయక్‌తండా, దుబ్బగూడ, మార్లవాయి, పారా, పవర్‌గూడ, రాశిమెట్ట, ఊసేగాం పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. ఈ విషయంపై డీపీవో ఉమర్ హుస్సేన్‌ను వివరణ కోరగా జిల్లాలో 49 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహ క నిధులు రాలేదని తెలిపారు.

ప్రభుత్వం పట్టించుకోలేదు..

ఉపాసె సంజీవ్, కొండపల్లి సర్పంచ్,పెంచికలపేట మండలం



ఏకగ్రీవమైన పంచాయతీలకు ప్రభుత్వం ఇస్తానన్న నజరానాపై ప్రభుత్వం పట్టించుకోలేదు. గత ప్రభుత్వం రూ.10 లక్షలు ప్రోత్సాహ కం అందిస్తామని ప్రకటించింది. ప్రభుత్వం అందించే నజరానాతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని భావించాం. రాజకీయాలకు అతీ తంగా ముందుకు వచ్చి పాలక వర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం. పదవీ కాలం ముగుస్తున్నా నేటికి పైసా కూడా రాలేదు.

పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలి

ఆసిఫాబాద్, జనవరి 30: పదో తరగతి వార్షిక పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యా యులు కార్యాచరణ ప్రకారం విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా కృషి చేయాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని చెప్పారు. విద్యార్థుల సందేహాలను నివృతి చేయాలని ఈ సందర్భగా ఆయన సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- కేంద్రం నిధులతోనే పనులు
- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

చింతలమానేపల్లి, జనవరి 30: సిర్పూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. చింతలమానేపల్లి మండలంలో పర్యటించి పలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఖర్జవెల్లి, చింతలమానేపల్లి మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సబ్ సెంటర్, మండలంలోని రవీంద్రనగర్ గ్రామంలో ఉన్న శివుడి విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు అందజేస్తున్నదని చెప్పారు. ఆ నిధులతో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు శాయశక్తుల కృషి చేస్తామని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తరపున డాక్టర్‌లు, వైద్య సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు. ఈ సబ్ సెంటర్‌లో ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఎంపీపీ నానయ్య, జడ్పీటీసీ శ్రీదేవి, ఎంపీటీసీ కల్పన, సర్పంచ్‌లు సుశీల్, నానయ్య, రీనా, నాయకులు శ్రీశైలం, డీఈ నర్సింహారావు, సందీప్‌రెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సీతారాం, మాజీ జడ్పీటీసీ మల్లయ్య, డాక్టర్ అజీముద్దీన్, తిరుపిగౌడ్, తుకారాం, సుధాకర్, సాయి, శ్రీమన్నారాయణ, సత్తన్న, బక్కయ్య పాల్గొన్నారు.

దహెగాం: దహెగాం మండలం గిరివెల్లి గ్రామంలో మంగళవారం జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ.20 లక్షల అంచనాలతో నిర్మించిన సబ్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ప్రారంభిం చారు. కార్యక్రమంలో డీఈ నర్సింహారావు, ఏఈ సందీప్‌రెడ్డి, జడ్పీ టీసీ శ్రీరామరావు, ఎంపీపీ సులోచన, సహకార చైర్మన్ తిరుపతిగౌడ్, నాయకులు ధనుంజయ్, వైస్ ఎంపీపీ సురేష్, డాక్టర్ రవళి, సర్పంచ్ రాజన్న, సంజీవ్, దామోదర్, రమేష్, నాయకులు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఆసిఫాబాద్, జనవరి 30: విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనంతో పాటు పరిసరాలు పరిశుభ్రత పాటించే విధంగా నాల్గో తరగతి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు రమాదేవి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఆదర్శ క్రీడా పాఠశాలలో ఏటీడీవో పరిధిలోని ఆశ్రమ పాఠశాలల కుక్, కామాటీ, పనిమనుషులకు మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహ నిర్వహణలో సిబ్బంది పాత్రి కీలకమన్నారు. ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న సిబ్బంది పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుధాకర్‌నాయక్, ఏసీఎంవో ఉద్దవ్, ఏటీడీఓలు క్షేత్రయ్య, కమ్మర్‌హుస్సేన్, జీసీడీఓ శకుంతల, హెచ్‌ఈవో శ్యాంలాల్, రషీద్, సూపర్‌వైజర్ ఉత్తంరాథోడ్, హచ్‌డబ్ల్యూఓలు శ్రీనివాస్, సాయి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

వాంకిడి, జనవరి 30: వాంకిడి మండలంలోని కనర్‌గాం గ్రామానికి చెందిన నికోడే మోతిరాం(65) అనే వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోతిరాం కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్సలు చేయించినప్పటికీ నయం కాక పోవడంతో మనస్తాపం చెందాడు. సోమవారం మద్యం మత్తులో చేనుకు వెళ్లి పురుగుల మందు తాగాడు. కుటుంబీకులు అపస్మారక స్థితిలో ఉన్న మోతిరాంను ఆసిఫాబాద్‌లో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మోతిరాం కుమారుడు సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి

సిర్పూర్(యు), జనవరి 30:మండలంలో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుప డాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, నాయకులు ఆత్రం దౌలత్‌రావు, శేక్ ఖలీల్, సంజీవ్, రాయిసెంటర్ సర్మెడి ఆత్రం ఆనంద్‌రావు, సురేష్, జిలెపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు స్వీకరణ

జైనూర్, జనవరి 30: జైనూర్ నూతన సీఐగా కె అంజయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సీఐ మలేష్ ముధోల్‌కు బదిలీ అయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

రేపటి నుంచి పత్తి కొనుగోళ్లు నిలిపివేత

జైనూర్, జనవరి 30: మండల కేంద్రంలోని రెండు జిన్నింగ్ ఫ్యాక్టరీలలో పత్తి, పత్తి గింజల నిలువ అధికమైందని, దీంతో స్థల ప్రభావం కారణంగా ఫిబ్రవరి 1 నుంచి పత్తి కొనుగోలును నిలిపి వేస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఈర్నా అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు. రైతులు గమనించి సహక రించాలని ఆయన కోరారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

ఆసిఫాబాద్, జనవరి 30: ఆసిఫాబాద్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన జాడి సాయికుమార్ జాతీయ స్థాయి అండర్-19 బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పలువురు మంగళవారం అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో రాణించి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత క్రీడలపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబురావు, శంకర్, యాదగిరి, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం



ఆకట్టుకున్న బొమ్మల కొలువు



బొమ్మల కొలువుతో మహిళా క్లబ్ సభ్యులు

శ్రీరాంపూర్, జనవరి 30: శ్రీరాంపూర్‌లోని ఎల్లందు క్లబ్‌లో మహిళా క్లబ్ అధ్యక్షురాలు బి రాధాకుమారి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకుంది. ముఖ్య అతిథులుగా సింగరేణి సీఎండీ బలరాం సతీమణి శారద, డైరెక్టర్ (ఈఎం) సత్యనారాయణ సతీమణి హరిణి, డైరెక్టర్(ఆపరేషన్స్, పా) ఎన్వీకే శ్రీనివాస్ సతీమణి కళ్యాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అయోధ్య రామమందిరం, సమ్మక్క, సారక్క, పర్ణశాల, బృందావనం, తదితర ఆకృతులు ఆహూతులను ఆకట్టుకున్నాయి. శ్రీరాంపూర్ లేడీస్ క్లబ్ సభ్యులను ముఖ్య అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధ, సవిత, భవాని, లలిత గుప్తా పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

రెబ్బెన, జనవరి 29: కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఏఐటీయూసీ అధ్యక్షుడు, పర్మినెంటు వేజ్ బోర్డు సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించినందుకు మంగళవారం కైరిగూడలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఉపాధ్యక్షులు బయ్య మొగిలి, చిప్ప నర్సయ్య, పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, కైరిగూడ ఉపాధ్యక్షులు రహెమాన్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జగ్గయ్య, శేషు, కిరణ్, బాబు, రాజేష్ దివాకర్ పాల్గొన్నారు.

ప్రమాదాలను నివారించాలి

- విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు
- సేఫ్టీ జీఎం కేహెచ్‌ఎన్ గుప్తా



మాట్లాడుతున్న బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం కేహెచ్‌ఎన్ గుప్తా

మందమర్రి టౌన్, జనవరి 30: ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యంతో విధులు నిర్వహించడం ద్వారా ప్రమాదాలు సంభవిస్తాయని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం కేహెచ్‌ఎన్ గుప్తా అన్నారు. మంగళవారం మందమర్రి ఏరి యాలోని కేకే 5 గనిపై నిర్వహించిన సమావేశంలో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. విధులు నిర్వహించే సమయంలో తొంతరపాటు చర్యలు ప్రమాదాలకు తావిస్తాయని చెప్పారు. ఆలోచనతో పని చేయడం ద్వారా ప్రమాదాలు జరగవన్నారు. సర్ఫేస్ నుండి మొదలు భూగర్భంలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు రక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలనే విషయాన్ని మర్చిపోవద్దని సూచించారు. విధులు నిర్వహించేటప్పుడు ఇతర ఆలోచనలు పెట్టుకోవద్దన్నారు. ఏకాగ్రతతో పని చేయడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని చెప్పారు. ఇటీవల కాలంలో చాలా మంది కార్మికులు త్వరత్వరగా విధులు ముగించుకొని పైకి వెళ్లాలనే యోచనతో అనుకోని ప్రమాదాల భారిన పడుతున్నారని తెలిపారు. సంస్థ అభివృద్ధితో పాటు దేశ ప్రగతికి పాటు పడుతున్న కార్మికుల రక్షణకు యాజమాన్యం చర్యలు చేపడుతుందని అన్నారు. పనిస్థలాల్లో ఇబ్బందులు ఉన్నా, రూఫ్ కండీషన్‌తో పాటు సైడ్ పిల్లర్ సరిగా లేకున్నా ముందుగా అక్కడ రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అందుబాటులో ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. అనంతరమే అక్కడ విధులు నిర్వహించాలని సూచిం చారు. అధికారులు, కార్మికులు తేడా లేకుండా రక్షణ సూత్రాలు పాటిస్తూ ఒకరికొకరు పరస్పరం సహకరించుకోవడం వల్లనే సంస్థ ప్రగతి సాధిస్తుందని తెలిపారు. కార్మికులు ఉత్పత్తి ఉత్పాదకత పెంపుదలతో పాటు ప్రమాద రహిత సంస్థగా సింగరేణిని మొదటి స్థానంలో నిలుపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేకే 1 గ్రూపు ఏజెంట్ రాందాస్, గని మేనేజర్ భూశంకరయ్య, కార్తిక్, డిప్యూటీ మేనేజర్ జశ్వంత్, పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, కంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఎంఎస్ నుంచి తొలగింపు

శ్రీరాంపూర్, జనవరి 30: సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్(ఎస్‌సీకేఎస్- బీఎంఎస్) కేంద్ర కార్యవర్గ సభ్యుడు కాదాసి భీమయ్యను యూనియన్ నుంచి తొలగిస్తూ ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సంఘం వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడుతున్నందున తొలగించామని ఇక నుంచి యూనియన్‌కు సంబంధం ఉండదని ఆయన తెలిపారు.

అధికారుల సంఘం అధ్యక్షుడికి సన్మానం

శ్రీరాంపూర్, జనవరి 30: శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి అధికారుల సంఘం (సీఎం ఓఏఐ) అధ్యక్షుడిగా ఎన్నికైన క్వాలిటీ మేనేజర్ కె వెంకటేశ్వర్ రెడ్డిని నస్పూర్ మున్సిపల్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. అనుమాండ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో పుష్పగు చ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాఘవ రెడ్డి, సమ్మిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి



మాట్లాడుతున్న జీఎం మనోహర్

మందమర్రిటౌన్, జనవరి 30: ఏరియాకు నిర్ధేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఏరియా జీఎం మనోహర్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎల్లందు క్లబ్‌లో నిర్వహించిన మల్టీ డిపార్టుమెంట్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సంస్థ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పాటు సమిష్టి కృషితో అందరు పనిచేస్తే ఏరియా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సమావేశంలో అధికారులు నాగరాజు, రవీందర్, రాందాస్, రమేష్, ఏఐటీయూసీ కార్యదర్శి దాగం మల్లేష్, డీవైసీఎంవో ఉష, ఐఈడీ రాజన్న, పీఎం శ్యాంసుందర్, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కెనాల్‌ను పరిశీలించిన నాయకులు

రెబ్బెన, జనవరి 29: వట్టివాగుప్రాజెక్టు కెనాల్ డి9, డి10ను మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్‌రావు పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు దుర్గం దేవాజీ పాల్గొన్నారు.

ఆర్‌ఐగా షేక్ నాగుల్‌మీరా

ఆసిఫాబాద్, జనవరి 30: ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఆర్ఎ స్సైగా పని చేసిన షేక్ నాగుల్‌మీరా జిల్లాకు బదిలీపై వచ్చి ఆర్‌ఐగా పదోన్నతి పొందారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సురేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 30: కాగజ్‌నగర్ మార్కెట్ ఏరియాలో మంగళశారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. మార్కెట్‌లో మాట్కా ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నిర్వాహకుడు అర్జున్‌పై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

చెట్లతోనే మానవాళి మనుగడ

బెజ్జూరు, జనవరి 30: చెట్లతోనే మానవాళి మనుగడ ఆధార పడి ఉందవని జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్ అన్నారు. మంగళవా రం మండలంలోని చిన్నసిద్దాపూర్, సులుగుపల్లి గ్రామంలో అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల పేరుతో చెట్లను నరికితే రాబోయే తరాలకు అడవులపై అవగాహన లేకుండా పోతుందని చెప్పారు. దీంతో పాటు మానవాళికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వివరించారు. వన్యప్రాణులను సంరక్షించడంతో పాటు అడవులకు ఎలాంటి ముప్పు తలపెట్టద్దని గ్రామస్థులకు సూచించారు. వన్యప్రాణుల కారణంగా రైతులు సాగు చేస్తున్న పంటలకు నష్టం వాటిల్లితే పరిహారం ఇప్పించేందుకు ఉన్నతాధికా రులకు నివేదిస్తామన్నారు. అడవి పందుల దాడిలో పంటలకు ఎక్కడెక్కడ ఎంత నష్టం జరిగిందో తక్షణమే గ్రామస్థులు తీర్మానం చేసి అటవీ అధికారులకు ఇవ్వాలని సూచించారు. గ్రామంలో 15 మంది తునికాకు లబ్ధిదారుల అకౌంట్ నంబర్లు తప్పుగా ఉండడంతో బోనస్ రాలేదని చెప్పారు. త్వరలోనే ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట రేంజ్ అధికారి దయాకర్, ఎస్సై విక్రం, అధికారులు మల్లికార్జున్, శ్రీనివాస్, సర్పంచ్ రవి, ఎంపీటీసీ పర్వీన్‌సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్

సీఎం పర్యటనను అడ్డుకుంటాం

- తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్‌కుమార్

కెరమెరి, జనవరి 30: ఆదివాసీ సమస్యలపై తమ వైఖరి స్పష్టం చేయకుంటే సీఎం పర్యటనను అడ్డుకుంటామని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్ట బద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, గత ప్రభుత్వం 11 కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో చేసిన తీర్మానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పెషల్ డీఎస్సీ వేసి ఆదివాసీ యువతతో భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తుకారాం, సకారాం, శంకర్, భీంరావు, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పెద్ద దేవుడి ఉత్సవాలు

సిర్పూర్(యు), జనవరి 30: మండల కేంద్రంలోని ఖాతిగూడలో గల సేడ్మకి వంశీయుల పెద్ద దేవుడి(పెర్సాపెన్) ఉత్సవాలు రెండు రోజులుగా ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం గ్రామ అటవీ ప్రాంతంలో గల నదిలో పెద్ద దేవుడికి గంగా జలాభిషేకం చేశారు. పెర్సాపెన్‌కు సేడ్మకి వంశీయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఖాతిగూడలో గల పెద్ద దేవుడికి మఠంలో సే డ్మకి వంశీయులు మహా పూజ కార్యక్రమం నిర్వహించారు.

అభివృద్ధి ప్రణాళికపై సమీక్షా సమావేశం

సిర్పూర్(టి), జనవరి 30: మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో 2024-25 సంవత్సరానికి గాను అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్షా సమావేశం ఎంపీపీ సువర్ణ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్ ఎంపీటీసీలు సోహెల్ అహ్మద్, తుకారాం, మంగిలాల్, శైలజ, కీజర్ హుస్సెన్, ఏఓ మధులత, డాక్టర్ నవత, ఏపీఎం దుర్గయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 30: కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు సంతూర్, విప్రో కేర్ స్కాలర్‌కు ఎంపికవడంతో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనరసింహం అభినందించారు. కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు గీత, లత, రంజిత, శ్రీలత, ఆశ్విని, సుజాత, అంజలి, వైశాలి ఎంపికయ్యారని తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

బెల్లంపల్లి, జనవరి 30: మండలంలోని మాల గురిజాల గ్రామానికి చెందిన జాడి జగదీష్ (27) అనే మతి స్థిమితం లేని వ్యక్తి సోమవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తాళ్లగురిజాల ఎస్ఐ నరేష్ తెలిపారు. జగదీష్ నాలుగేళ్ళుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతుండేవాడు. సోమవారం అర్ధరాత్రి ఇంటి వెనుక ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

బెల్లంపల్లి, జనవరి 30: పట్టణంలోని బాబుక్యాంపు బస్తీలోని అంబేద్కర్ భవనం వద్ద సోమవారం జరిగిన హత్య కేసులో నిందితుడు షేక్ ఖాజా మొయినోద్దీన్‌ను అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ దేవయ్య తెలిపారు. మంగళవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో హత్య కేసు వివరాలను వెల్లడించారు. మృతుడు గాజవేని సంపత్ అలియాస్ శ్రీధర్, నిందితుడు షేక్ ఖాజా మొయినోద్దీన్‌లు ఇద్దరు ట్రాక్టర్ ఓనర్లని తెలిపారు. ట్రాక్టర్ ట్రిప్పుల విషయంలో వీరిద్దరికి గతంలో గొడవలు జరిగాయి. గొడవలను మనసులో పెట్టుకున్న షేక్ ఖాజా మొయినోద్దీన్ సంపత్ అలి యాస్ శ్రీధర్‌ను చంపాలని నిర్ణయించుకుని అవకాశం కోసం ఎదురు చూశాడు. సోమవారం ఎస్సీ కమ్యూని టీ హాలు వద్ద ఉన్నాడని తెలుసుకుని అక్కడకు వెళ్లిన షేక్ ఖాజా మొయి నోద్దీన్ సంపత్ తలపై కర్రతో బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ తెలిపారు. ఎస్ఐ రమేష్, ఏఎస్ఐ తిరుపతి, సిబ్బంది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జైపూర్, జనవరి 30: చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఉపేందర్ పేర్కొన్నారు. మంగళవారం సివిల్ రైట్స్‌డే సందర్భంగా మిట్టపల్లిలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో అందరు కలిసిమెలిసి ఉండాలని, గొడవలకు, అల్లర్లకు పాల్పడవద్దని సూచించారు. మహిళల కోసం ప్రత్యేక చట్టాలున్నాయని, మహిళలకు ఏమైనా సమస్యలుంటే పోలీసులను సంప్రదించాలన్నారు. యువతీ,యువకులు గొడవల్లో చిక్కుకోకుండా ఉండాలని, కేసులు నమోదైతే ఉద్యోగులకు అనర్హులవుతారన్నారు. సర్పంచు కె. సౌజన్యం, ఆర్ఐ తిరుపతి, నాయకులు నర్సయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాసిపేట: చిన్న ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సివిల్ రైట్స్‌డేను నిర్వహించారు. ఎస్ఐ గంగారాం, డిప్యూటీ తహసీల్దార్ మాణిక్‌రావ్ జాదవ్‌లు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ గుడి, బడి, తాగునీటి స్థలాల్లో కుల వివక్షత ప్రదర్శించరాదన్నారు. ఎస్సీ, ఎస్టీలను కులం పేరుతో దూషిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. సర్పంచు భుక్య సునీత, గ్రామస్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు

మందమర్రిరూరల్: పొన్నారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్ఐ రాజశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ సుమన్‌లు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అంటరానితనం రూపుమాపాలని సూచించారు. ఆర్ఐ పద్మజ, సర్పంచు లక్ష్మీశ్రీనివాస్, వాలా రవీందర్‌రావు, లింగయ్య పాల్గొన్నారు.

హాజీపూర్: పెద్దంపేట గ్రామంలో సివిల్ రైట్స్‌డేను నిర్వహించారు. ఎస్ఐ నరేష్‌కుమార్ చట్టాలు, పౌరుల హక్కుల గురించి వివరించారు. గ్రామాల్లో అందరు కలిసి మెలిసి జీవించాలని, అంటరానితనం నేరమని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ హరిత, ఆర్ఐ మంగ, సర్పంచు సుమలత తదితరులు పాల్గొన్నారు.

కన్నెపల్లి: జజ్జరవెల్లి గ్రామంలో సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. పౌరుల హక్కుల కోసం చట్టాలు ఉన్నాయని, వాటి గురించి ప్రజలు తెలుసుకోవాలన్నారు. మహిళలను గౌరవించాలన్నారు. ఎస్ఐ నరేష్,ఆర్ఐ కిషన్‌రావు, సర్పంచు సునీత, కార్యదర్శి, పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

బెల్లంపల్లి, జనవరి 30 : బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చర్ యాక్టివిటీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు కబడ్డీ, లాంగ్‌జంప్, హైజంప్, క్యారం, చెస్, వ్యాసరచన, డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ అంజయ్య, ఫిజికల్ డైరెక్టర్ బాబురావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిరుపేద గిరిజన కుటుంబానికి ఆర్థికసాయం

దండేపల్లి,జనవరి 30: రాజుగూడ గిరిజన గ్రామానికి చెందిన పురక శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయంను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల దుర్గప్రసాద్‌తోపాటు నాయకులు ఆర్థికసాయంను అందజేశారు. మాజీ సర్పంచ్ కాంతరావు, లింగారావు, పార్టీ నాయకులు జంగు, రమేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

జీవాల పట్ల కరుణ కలిగి ఉండాలి


రేబిస్ వ్యాధి నివారణ టీకాలను వేస్తున్న పశువైద్యులు

హాజీపూర్, జనవరి 30 : జీవాల పట్ల ప్రతీ ఒక్కరు కరుణ కలిగి ఉండాలని మండల పశు వైద్యాధికారులు శాంతిరేఖ, సరితలు అన్నారు. జంతు సంరక్షణ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలను వేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర గోవధ నిషేధ చట్టం ప్రకారం ఆవులు, దూడలను వధించడం నిషేధమని తెలిపారు. జంతువులను హింసించడం, బాధించడం నేరమన్నారు. పెట్ షాపులు నిర్వహించే వారు నిబంధనలు పాటించాలన్నారు. అగ్నివేష్, స్వప్న పాల్గొన్నారు.

జన్నారం: జన్నారం పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు పశువైద్య సిబ్బంది తెలిపారు. 126 పెంపుడు కుక్కలకు టీకాలను వేసినట్లు పేర్కొన్నారు. పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భీమారం: పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు పశువైద్యాధికారి రాకేశ్‌శర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు క్రమం తప్పకుండా టీకాలను వేయించాలని సూచించారు. నరసింహులు, సంపత్, రమేష్ పాల్గొన్నారు.

దండేపల్లి: జంతువుల సంరక్షణ సామాజిక బాధ్యత అని పశువైద్యాధికారి డాక్టర్ దన్‌రాజ్ అన్నారు. ఉన్నత పాఠశాలలోని జంతుల సంక్షేమ పక్షత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతీ పౌరుడు మూగజీవాల పట్ల కరుణ కలిగి ఉండాలన్నారు. పాఠశాల హెచ్ఎం శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలి

హాజీపూర్, జనవరి 30 : మండలంలోని గుడిపేటలో మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని సర్పంచు లగిశెట్టి లక్ష్మీ మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. గ్రామంలో పది వేల జనాభా ఉందని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, రైతులు ఇతర ప్రాంతాల్లోని మీ సేవ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. వెంటనే మండలంలో మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నవించారు.

బైరవస్వామికి జాయింట్ కలెక్టర్ పూజలు

కోటపల్లి, జనవరి 30 : మండలంలోని పారుపెల్లి బైరవస్వామిని మంగళవారం జయశంకర్‌భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కె. వెంకటేశ్వర్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనను సన్మానించారు.

విద్యార్థి ప్రతిభ

హాజీపూర్, జనవరి 30 : ఈ నెల 28న హైద్రాబాద్‌లో జరిగిన సెకండ్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఇన్విటేషన్ పోటీల్లో గుడిపేట మౌంట్ కార్మెల్ స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి సాయితేజ గోల్డ్ మెడల్ సాధించాడు. విద్యార్థికి సినిమా నటుడు, కరాటే మాస్టర్ సుమన్ గోల్డ్‌మెడల్ అందజేశారు.

గాంధీ ఆశయసాధనే లక్ష్యంగా ముందుకు సాగాలి


మందమర్రిలో గాంధీ చిత్రపటానికి పూల మాల వేస్తున్న కమిషనర్, బెల్లంపల్లి గాంధీ విగ్రహానికి నివాళి

బెల్లంపల్లి, జనవరి 30: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు మంగళవారం నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ చేసిన సేవలను కొనియాడారు. పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్యమాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, నాయకులు జయరాంయాదవ్, కంకటి శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: మహాత్మా గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఠాగూర్ స్టేడియం వద్ద గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు గాంధీ చూపిన అహింస, శాంతి మార్గంలో నడుచుకోవా లన్నారు. నాయకులు తేజావత్ రాంబాబూ, యూత్ పట్టణ అధ్యక్షుడు మోకనపల్లి రామకృష్ణా, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు లాడెన్, కనకరాజు, కుమార్, పుష్ప, కమల, సృజన, శారదసునీత, దీప, పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: గాంధీ వర్ధంతిని పట్టణంలోని ఆయా కుల సంఘాలు, పార్టీలు, ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించాయి. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజు గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు సీనియర్ అసిస్టెంట్లు ఎ రాణి, వి ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్లు ఎండి జాఫర్, తదితరులు పాల్గొన్నారు. పాత బస్టాండ్ యాపల్ ఏరియాలో గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూల మాల వేసి నివాళులర్పించారు. జాతిపిత ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలిపారు. నాయకులు నోముల ఉపేందర్, సొత్కు సుదర్శన్, నెర్వెట్ల శ్రీనివాస్‌లు చిత్రపటానికి నివాళులర్పించారు. అనుబంధ సంఘాల నాయకులు రజిని, సుకూర్, ఆలం శంకర్, శ్రీనివాస్, గణేష్ పాల్గొన్నారు.

జన్నారం: జన్నారంలో మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముజాఫర్ ఆలీఖాన్, మాణిక్యం, రాజశేఖర్, శంకరయ్య, ఇసాక్, మోహన్‌రెడ్డి, కరునాకర్, రవి, ఇందయ్య, రమేష్, నందునాయక్, రాజేశ్వర్, తిరుపతి, ప్రవీణ్, పెద్దన్న పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని నివారిద్దాం


దహెగాంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

దహెగాం, జనవరి 30: కుష్టు వ్యాధిని నివారించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీహెచ్‌వో సంపత్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ నిర్వహించారు. వ్యాధి లక్షణాలను ప్రాథ మిక దశలోనే గుర్తిస్తే పూర్తిగా నిర్మించవచ్చన్నారు. కుష్టు వ్యాధి మచ్చలు శరీరంపై స్పర్శ లేకుండా ఉంటాయని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి స్పందన, ఏఎన్ఎంలు లక్ష్మి, సర్పంచ్‌లు లక్ష్మి, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శివకేశనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కుష్టు వ్యాధి నివారణపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వినయ్ మాట్లాడుతూ స్పర్శ లేని రాగి రంగు, గోదుమ రంగు మచ్చలు ఉంటే ప్రభుత్వ వైద్య శాలలో చూపించుకోవాలని చెప్పారు. ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 3 తేదీ వరకు గ్రామాల్లో కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఈవో రవిదాస్, ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిర్పూర్(టి): కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరు పాటు పడాలని డాక్టర్ నవత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదికలో కుష్టు వ్యాధి నివారణపై అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, సోహెల్ అహ్మద్, తుకారాం, మంగిలాల్, శైలజ, కీజర్ హుస్సేన్, ఏవో మధులత, డాక్టర్ నవత, ఏపీఎం దుర్గయ్య అధికారులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ఎంపీ సీటు మాదిగలకు కేటాయించాలి

లక్షెట్టిపేట రూరల్, జనవరి 30 :రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ సీటు మాదిగలకు కేటాయించాలని మాదిగల అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుందిల్ల సమ్మయ్య పడిగెల నరేష్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి మాలలు మాత్రమే పదవులు అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో మాదిగలకే ఎంపీ సీటు కేటాయించాలని కోరారు. ఆగం చంద్రశేఖర్‌కు ఎంపీ సీటు కేటాయించాలని కోరారు.

పెద్దపల్లి ఎంపీ టికెట్ ఆశిస్తున్నా

చెన్నూరు, జనవరి 30: కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇవ్వాలని సర్పంచు జాడి రాజన్న అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావులను కలిసి ఎంపీ టికెట్ కోసం విన్నవించానన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాముత్తారం అధ్యక్షురాలు కార్తీ, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా దివాకర్‌రావు చేసింది శూన్యం

ఏసీసీ, జనవరి 30: మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు రెండు దశాబ్దాలు శాసన సభ్యుడిగా పనిచేసి నియోజకవర్గానికి చేసింది శూన్యమని కాంగ్రెస్ నాయ కులు ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీల ఫ్లోర్‌లీడర్లు రావుల ఉప్పలయ్య, వేణు మాట్లాడుతూ దివాకర్ రావు ఇప్పటికైన తీరు మార్చుకోవాలని, ప్రేంసాగర్‌రావుపై అసత్య ఆరోపణలు చేయవద్దన్నారు. గసమావేశంలో నాయకులు పూదరి తిరుపతి, హేమలత, పెంట రజిత తదితరలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

హాజీపూర్, జనవరి 30: ప్రతిమ ఫౌండేషన్-ప్రతిమ ఆసుపత్రి సంయుక్త సహకారంతో జెడ్పీటీసీ శిల్పశ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రజ ల ఆరోగ్య సంరక్ష ణకే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. అవసర మైన వారికి కరీంనగర్‌లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించి వైద్యచికిత్సలు అందిస్తామన్నారు. శంకర్, దొమ్మటి సత్తయ్య, పోడేటి సత్తయ్య, పూదరి రవి, విష్ణు, భూమయ్య, అచ్చయ్య, పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

పెంచికలపేట, జనవరి 30: యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు అన్నారు. పెంచికలపేట మండలంలోని మేరగూడ గ్రామంలో పోలీసులు మీ కోసం కార్యక్రమంలో 1.50 క్వింటాళ్ల బియ్యంను ఎనిమిది నిరుపేద కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా, పేకాట, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు నిబంధనలు పాటించాలి

వాంకిడి, జనవరి 30: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని వాంకిడి ఎస్సై సాగర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రోడ్డు నిబంధనలపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి వేగంతో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. జాతీయరహదారిపై యూ టర్న్‌ల వద్ద వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. వాహనాలను ఓవర్ టేక్ చేయకూడదని తెలిపారు.

చింతపల్లిలో గ్రామసభ


తిర్యాణి, జనవరి 30: మండలంలోని చింతపల్లి గ్రామ పంచాయతీ కార్యాల యంలో మంగళవారం సర్పంచ్ రుక్మిణిదేవ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ చింతపల్లి గ్రామ పంచాయతీ చాలా అభివృద్ధి సాధించిందని చెప్పా రు. ఇంకా చేపట్టాల్సిన పనులపై గ్రామసభలో చర్చించారు. కార్యక్ర మంలో నాయకులు శంకర్, మధుకర్, రమేశ్, కార్యదర్శి రాజేష్, పాల్గొన్నారు.

సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం


కౌటాలలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సన్మానిస్తున్న నాయకులు

కౌటాల, జనవరి 30: కౌటల మండలంలోని సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో సన్మానించారు. సర్పంచ్‌ల పదవీ కాలం బుధవారం నుంచి ముగియనుండడంతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు చేపట్టిన అభివృద్ధితో పల్లెలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అనూష, ఎంపీడీవో నస్రుల్లాఖాన్, ఏపీవో పూర్ణిమ, ఏవో రాజేష్, ఏపీఎం వెంకటరమణ, ఎంఈఓ సోమయ్య, ఎంపీటీసీలు మనీష్, వసంత్‌రావు, శిరీష, వనిత, కోఆప్షన్ అజ్మత్ అలీ, నాయకులు గంగారాం తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో ఎంపీపీ సుజాత, జడ్పీటీసీ సరిత సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సన్మానించారు. ఈ నెల 31తో పద వీ కాలం పూర్తవుతుందని, ఈ సందర్భంగా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను సన్మానించామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాసిం గ్, కో ఆప్షన్ సభ్యుడు సాజిద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

మంచిర్యాల
జిల్లా వార్తలు
5
బుధవారం 31 జనవరి 2024

పాఠ్య పుస్తకాల కొనుగోలుకు దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 30: జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (మహిళలు)లో పాఠ్యపుస్తకాల కొనుగోలుకు అధీకృత డీలర్లు, వ్యక్తుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయకర్త బాల భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు జైపూర్‌లోని టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ బాలుర పాఠశాలలో దరఖాస్తు ఫారాలు పొంద వచ్చన్నారు. 8న దరఖాస్తులు సమర్పించాలని, 9న కలెక్టరేట్‌లో జిల్లా కొనుగోలు కమిటీ సమక్షంలో ప్రక్రియ నిర్వహిస్తామన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఆర్జేడీ విచారణ



అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రీజనల్ డైరెక్టర్

బెల్లంపల్లి, జనవరి 30: బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రీజనల్ డైరెక్టర్ షాహిద్ మసూద్ మంగళవారం విచారణ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో అనుమతులు లేని అక్రమ కట్టడాలు, ఇంటి నంబర్ల కేటాయింపులు, సమాచారం లేకుండా నంబర్‌ల తొలగింపుపై అందిన ఫిర్యాదులపై విచారణ జరిపినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులపై సంఘటన స్థలానికి వెళ్లి విచారించామన్నారు. పూర్తి విచారణ జరిపి రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారికి నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. విచారణలో మున్సిపల్ కమిషనర్ భుజంగం, ఆర్‌డీవోఆర్‌వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోడు సమస్య పరిష్కరించాలి

వేమనపల్లి, జనవరి 30: బుయ్యారం శివారు సర్వే నంబరు 66లోని పోడు భూములను సాగు చేసుకోనివ్వాలని హైద్రాబాద్‌లోని మహాత్మాజ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో సోమవారం గ్రామానికి చెందిన 22 మంది పోడు రైతులు వినతిపత్రం అందించారు. 20 ఏండ్లుగా పోడు సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, అప్పటి ప్రభుత్వం పట్టాలు కూడా ఇచ్చిందన్నారు. అటవీ శాఖ అధికారులు తమ భూముల్లో కందకాలు తవ్వి అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై విచారణ చేసి న్యాయం చేయాలని, ఫారెస్టు అధికారులు రాకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

పౌష్టికాహార లోపంతోనే రక్తహీనత



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ పద్మశ్రీ

కాసిపేట, జనవరి 30: పౌష్టికాహార లోపంతోనే రక్తహీనత పెరిగి పిల్లలు వ్యాధుల బారిన పడుతున్నారని ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ పద్మశ్రీ అన్నారు. మంగళవారం మల్కేపల్లి, దేవాపూర్, రేగులగూడెం ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో 110 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. 20 మంది రక్తహీనతతో బాధపడుతుండగా వీరిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఆమె మాట్లాడుతూ ఎనిమియా ముక్త్ భారత్‌లో భాగంగా విద్యార్థులకు రక్త పరీక్షలు చేశామన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే రక్తహీనతకు గురవుతున్నారన్నారు. ప్రధానోపాధ్యాయులు అజ్మీర నర్సింహా, ఎస్‌వో సరిత, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మందమర్రిరూరల్, జనవరి 30: పొన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు ఎస్ఐ రాజశేఖర్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ వాడడం తగ్గించాలని, చదువుపై దృష్టి సారించాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ నెంబర్లు చెప్పవద్దన్నారు. ఈ విషయాలను తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ సుమన్, ప్రధానోపాధ్యాయుడు దత్తు, నాయకులు సంకె శ్రీనివాస్, వాల రవీందర్ రావు, ఈద లింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్య

హాజీపూర్, జనవరి 30: ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్య అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం వేంపల్లిలోని ఆర్టీఏ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, ట్రిబుల్ రైడింగ్ చేయరాదని సూచించారు. మద్యం సేవించి, అతి వేగంగా వాహనాలు నడపవద్దన్నారు. నియమాలు ఉల్లంఘించే వాహనదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంవీఐ వివేకానంద రెడ్డి, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడాలి

ఏసీసీ, జనవరి 30: హెల్మెట్ ప్రాణాన్ని కాపాడే ఆయుధమని డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడిపే వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ఉపయోగించని వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనదారులు ప్రమాదాలకు గురై తరుచుగా మృత్యువాత పడతున్నారని అన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని, ట్రిబుల్, ర్యాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న రైతులు

చెన్నూర్, జనవరి 30: పత్తి కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని మంగళవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టారు. రైతులు మాట్లాడుతూ సీసీఐ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వరకు టోకెన్‌లు ఇచ్చారని, మార్కెట్ యార్డులో ఉన్న వాహనాలకు టోకెన్‌లు ఇవ్వాలని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న సీసీఐ సీపీవో ఉయద్‌షా, కార్యదర్శి రామాంజనేయులు రైతులతో మాట్లాడారు. మార్కెట్ యార్డులో ఉన్న వాహనాలకు టోకెన్‌లు ఇస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బుధవారం అన్నింటికి టోకెన్‌లు ఇస్తామని తెలిపారు. దీంతో రైతులు ధర్నా విరమించారు.

చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్



- ఫిబ్రవరి 9న నిర్వహించాలని ఈసీ ఆదేశాలు
- హస్తగతం కానున్న మంచిర్యాల, నస్పూర్ బల్దియాలు
- ఏర్పాట్లలో నిమగ్నమైన జిల్లా యంత్రాంగం

మంచిర్యాల, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీల చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించడానికి మార్గం సుగమమైంది. ఫిబ్రవరి 9న సమావేశం నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. మంచిర్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో నియోజకవర్గం పరిధిలోని మున్సిపాలిటీల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ముందుగా మున్సిపాలిటీలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే చేరికలను ప్రోత్సహించడంతో బల్దియాల్లో కాంగ్రెస్ సభ్యుల మెజార్టీ పెరిగింది.

అవిశ్వాస పరీక్షలో నెగ్గడంతో...

మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అవిశ్వాస పరీక్షలో నెగ్గడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. మంచిర్యాలలో ఈ నెల 11న అవిశ్వాసం ప్రవేశపెట్టగా, నస్పూర్‌లో 12వ తేదీన అవిశ్వాస తీర్మానం చేశారు. రెండు మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానం నెగ్గిన కారణంగా మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముకేష్ గౌడ్, నస్పూర్ చైర్మన్ ఈసంపెల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్‌లు పదవీచ్యుతులు కాగా వారి స్థానంలో కొత్తవారిని ఎన్నుకోవలసి ఉంది. రెండు మున్సిపాలిటీల్లో అవిశ్వాసం నెగ్గడంతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ ఎన్నికలు నిర్వహించాల్సిందిగా ఎలక్షన్ కమిషన్‌కు సమాచారం అందించారు. దీంతో ఫిబ్రవరి 9న రెండు మున్సి పాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ల పదవులకు ఎన్నికలు నిర్వహించేలా నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల ఏర్పాట్లలో జిల్లా అధికార యంత్రాంగం నిమగ్నమైంది.

మిగతా చోట్లా అవిశ్వాసాలు...

మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలతో పాటు లక్సెట్టిపేట, క్యాతనపల్లి, బెల్లంపల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్లపై సభ్యులు అవిశ్వాసం కోసం నోటీసులు ఇచ్చారు. వీటిలో మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగా, మిగతా చోట్ల త్వరలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలున్నాయి. లక్సెట్టిపేటలో కాంగ్రెస్ సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్లపై అవిశ్వాసానికి నోటీసులు ఇవ్వగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ సభ్యులే అవిశ్వాసానికి నోటీసు ఇచ్చారు. బీఆర్ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను గద్దెదించేందుకు ఆ పార్టీ కౌన్సిలర్లే రంగం సిద్ధం చేయగా అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులు ఉండగా, ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు ఉండే వారు. ఇటీవల 11 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఎమ్మెల్యే గడ్డం వివేక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 13కు పెరిగింది. మున్సిపాలిటీలో ఇప్పటికే అవిశ్వాస నోటీసు ఇచ్చిన కారణంగా ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయితే మెజార్టీ సభ్యులు కాంగ్రెస్‌లో ఉన్నందున క్యాతనపల్లి కూడా హస్తగతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. లక్సెట్టిపేట, బెల్లంపల్లి మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగిరే అవకాశాలు ఉన్నాయి.

ముందస్తు రాజీనామాలు...

మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ సభ్యుల సంఖ్య పెరగ డంతో బలనిరూపణ పరీక్షల్లో ఓటమి తప్పదని గ్రహించిన మంచిర్యాల చైర్మన్, వైస్ చైర్మన్లు ప్రత్యేక సమావేశానికి ముందే వారి పదవులకు రాజీనామా చేశారు. నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ తన పదవికి రాజీనామా చేయకపో వడంతో అవిశ్వాస పరీక్షలో ఓటమి పాలుకావడంతో పదవీచ్యుతుడయ్యారు. అక్కడి వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ఆయన తన పదవికి రాజీనామా చేయడంతో అవిశ్వాస తీర్మానం నుంచి తప్పించుకున్నారు.



మంచిర్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్లు (ఫైల్)

హస్తగతం లాంఛనమే....

మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీల్లో మ్యాజిక్ ఫిగర్‌ను దాటి కాంగ్రెస్ సభ్యుల మెజార్టీ ఎక్కువగా ఉండటంతో రెండు మున్సిపాలిటీలు హస్తగతం కావడం లాంఛనమే కానుంది. మంచిర్యాల మున్సిపల్ చైర్మన్‌గా 30వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ రావుల ఉప్పలయ్య, వైస్ చైర్మన్‌గా 2వ వార్డు కౌన్సిలర్ సల్ల మహేష్‌లు, నస్పూర్ మున్సిపాలిటీలో చైర్మన్‌గా సురిమిల్ల వేణు, వైస్ చైర్‌పర్సన్‌గా గెల్లు రజిత ఎన్నికయ్యే అవకాశం ఉంది.

కళాకారుడికి మంత్రి అభినందన

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 30 : జిల్లా కేంద్రానికి చెందిన పెయింటింగ్ కళాకారుడు భాస్కర్ల వాసును మంగళవారం హైద్రాబాద్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అభినందించారు. వాసు కళాకారుల సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు.

కళోత్సవ్‌లో పాల్గొన్న వారికి సన్మానం

కాసిపేట, జనవరి 30: ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుంచి కళోత్సవ్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను, ప్రోత్సహించిన గైడ్ టీచర్ బండ శాంకరిని మోటివేషన్ చారిటబుల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మంగళవారం సన్మానించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ ముత్యంపల్లి పాఠశాల నుంచి కళోత్సవ్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విద్యతోపాటు సాంస్కృతిక రంగాల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలన్నారు. హెచ్ఎం వెంకటేశ్వరస్వామి, ఉపాధ్యాయులు జ్యోతి, కృష్ణ గోపాల్, మాధవీలత, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

సాధ్యం కాని హామీలతో ప్రభుత్వం ఏర్పాటు



మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి

బెల్లంపల్లి, జనవరి 30 : అమలుకు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పద్మశాలి భవన్‌లో నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని అయినా భయపడేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 50 రోజుల్లో 14 వేల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థను అదానీకి అమ్మేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర పన్నుతున్నారని, ఇది కార్మికులు, ప్రజలు గ్రహించాలన్నారు. యూట్యూబ్ చానళ్లు, కొన్ని పత్రికలు ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేశాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములు సహజమని కార్యకర్తలు నిరాశకు గురి కావద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చి ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ కార్యకర్తల జోలికి వస్తే తొక్కి పేగులు తీస్తామని హెచ్చరించారు. స్థానికులకే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని, ఈ విషయంపై అధిష్ఠానం దృష్టి సారించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, ఎమ్మెల్సీ దండె విఠల్, మాజీ మంత్రి బోడ జనార్దన్, జెడ్పీ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొనకల్ పీఏసీఎస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం



అవిశ్వాస సమావేశంలో పాల్గొన్న సభ్యులు

జన్నారం, జనవరి 30: పీఏసీఎస్ చైర్మన్ శీలం రమేష్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మండలంలోని పొనకల్ పీఏసీఎస్ చైర్మన్‌పై సభ్యులు ఈ నెల 8న అవిశ్వాసం పెట్టాలని 13 మంది డైరెక్టర్లకుగాను 10 మంది స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ కమిషనర్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ క్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి డీసీవో నర్సయ్య అవి శ్వాస తీర్మానాన్ని మంగళవారం చేపట్టగా పది మంది డైరెకర్లు ప్రస్తుత చైర్మన్ శీలం రమేష్‌కు వ్యతిరేకంగా చేతులు లేపడంతో అవిశ్వాసం నెగ్గింది. దీంతో డీసీవో నర్సయ్య మాట్లాడుతూ తీర్మానాన్ని పరిగణలోకి తీసుకుని ప్రస్తుత అధ్యక్షుడు పదవి కోల్పోవడంతో తాత్కాలిక అధ్యక్షుడిగా ఉపాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తు న్నట్లు తెలిపారు. బుధవారం అధ్యక్షుడి ఎన్నిక నిర్వహిస్తామన్నారు. డైరెక్టర్లు శ్రీనివాస్, సుధాకర్, రవి, సత్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బెల్లంపల్లి, జనవరి 30: కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని డీపీఎంవో రమేష్, డాక్టర్ ఇవాంజిలిన్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం తాళ్లగురిజాల పీహెచ్‌సీలో కుష్టు వ్యాధి నివారణ ర్యాలీ, సదస్సును నిర్వహించారు. అంతకుముందు గాంధీ వర్ధంతిని నిర్వహించారు. వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి చర్మానికి, నరాలకు సోకుతుందని తెలిపారు. ఈ వ్యాధి బహిర్గతం కావడానికి మూడు నుంచి 5 సంవత్సరాల సమయం పడుతుందన్నారు. వ్యాధిని మందులతో 6 నెలల నుంచి 12 నెలల వరకు నిర్మూలించవచ్చని తెలిపారు. హెచ్ఈవో సమ్మయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: కుష్టు నివారణే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలని ఎంపీపీ గుర్రం మంగ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ వేల్పుల రవి, డాక్టర్ రమేష్‌లు పేర్కొన్నారు. మంగళవారం అందుగులపేటలో గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు నివారణపై అవగాహన కల్పించారు. చర్మంపై ఎర్ర మచ్చలు ఏర్పడితే వెంటనే ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. మండలంలో 8 మంది వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారికి చికిత్స అందిస్తున్నామని వైద్యుడు తెలిపారు. సర్పంచు ఏనుగు తిరుపతిరెడ్డి, వైఎస్ ఎంపీపీ రాజ్‌కుమార్, డీపీఎంవో శివకుమార్, వెంకటేశ్వర్లు, గంగాధర్, సంధ్యారాణి, కవిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



లక్సెట్టిపేట గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 30: జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ రాహుల్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా గ్రంథాలయాన్ని సంస్థ కార్యదర్శి రాజుతో కలిసి పరిశీలించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను తొలగించాలన్నారు. విద్యుత్, ఇతర బిల్లులు బకాయిలు లేకుండా చూడాలన్నారు. పాఠకులకు అవసరమైన పత్రికలు, పుస్తకాలతోపాటు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలన్నారు.

దండేపల్లి: మండల కేంద్రంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి చేయనున్నట్లు అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో రూ.30లక్షలతో గ్రంథాలయ భవన నిర్మాణానికి పరిశీలించారు. శాఖ గ్రంథాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎంపీడీవో వేముల మల్లేషం, సర్పంచ్ భూక్య చంద్రకళ, కార్యదర్శి శ్రీలతరెడ్డి, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ చీర్ల వెంకటేశ్వర్లు, బొమ్మెన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట రూరల్: గ్రంథాలయాన్ని పాఠకులకు సౌకర్యంగా ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ రాహుల్ అధికారులను ఆదేశించారు. పాత ఎంపీ డీవో కార్యాలయం ఆవరణలోని విశ్రాంతి భవనంలో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. గ్రంథాలయంలో సౌకర్యాల గురించి అధికారులను ఆరా తీశారు. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఉపయోగపడే స్టడీ మెటీరియర్స్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తహసీల్దార్ రఘునాథ్‌రావు మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి గ్రంథాలయశాఖ అధికారులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడిగా గోపాల్

ఏసీసీ, జనవరి 30: టీఎన్‌జీవో మంచిర్యాల యూనిట్ కార్యవర్గాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవన్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగుల గోపాల్, ఉపాధ్యక్షుడిగా బి.ప్రకాష్, కార్యదర్శిగా అజయ్‌ప్రశాంత్, జాయింట్ సెక్రెటరీ వుమెన్‌గా అరుణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సందీప్, కోశాధికారిగా సతీష్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ప్రవీణ్‌కుమార్, ప్రసన్నలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా టీఎస్‌జీవో ఫారెస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పొన్న మల్లయ్య వ్యవహరించారు. సభ్యులను జిల్లా అధ్యక్షుడు శ్రీహరి అభినందించారు.

1న నిర్మల్‌లో సమావేశం

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 30: మంచిర్యాల, కుమరంభీంఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఓటరు జాబితా పరిశీలకులు ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి భారతి లక్‌పతి నాయక్ ఫిబ్రవరి 1న నిర్మల్ రానున్నారని కలెక్టర్ బదావత్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే సమావేశానికి జిల్లాలోని ఎన్నికల అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

యూనియన్ సభ్యుల రాజీనామా

ఏసీసీ, జనవరి 30 : జిల్లా మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక యూనియన్ సభ్యులు మంగళవారం పదవులకు రాజీనామా చేశారు. వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా సంఘం గౌరవాధ్యక్షుడిగా ఉన్న సుదమల్ల హరికృష్ణ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. దీంతో యూనియన్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామన్నారు. చిప్పకుర్తి నర్సయ్య, నవీన్, శ్రీనివాస్, రఘుపతి, భూమేష్ పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

ఏసీసీ, జనవరి 30: మంచిర్యాల పట్టణంలో బుధవారం నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని కమిషనర్ మారుతిప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులో భాగంగా సరఫరా ఉండదన్నారు.

ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న డీవైఈవో శైలజ

ఏసీసీ, జనవరి 30: ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శైలజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమా వేశంలో ఆమె మాట్లాడారు. 36 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈసీ సభ్యులు శరత్‌కుమార్, పద్మ, కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

వరినాట్లపై రైతులకు అవగాహన

కోటపల్లి, జనవరి 30: ఏదులబంధం, పుల్లగామ, సిర్సా, రొయ్యలపల్లి గ్రామాల్లో మంగళవారం ఏవో మహేందర్ వరి క్షేత్రాలను సందర్శించి నాట్లపై రైతులకు అవ గాహన కల్పించారు. చలి తీవ్రత పెరిగినందు వల్ల నాట్లు వేసిన నాలుగైదు రోజులకు ఒకసారి పొలం ఆర బెడుతూ నీరు పెట్టాలన్నారు. జింక్‌లోపం, కాండం తొలిచే పురుగు, యూరియా వాడకం, కార్బోఫ్యూరాన్ గుళికలు రసాయనాలపై అవగాహన కల్పించారు. ఏఈవో సుమన్ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో